# అక్కని వదిలేయండి

కె.బి. కృష్ణ



"మన అమ్మాయి డాక్టరైపోయి, మన చంటాడు ఇంజనీరు అయిపోతే నిజంగా నా అంత అదృష్టవంతుడు ఈ లోకంలో ఉండడు. నేను ఇంజనీరు అయినంత మాత్రాన కూతుర్ని, కొడుకుని, డాక్టర్ని, ఇంజనీరుని చేయగలనా అని నన్ను ఆక్షేపించే వాళ్ళ నోళ్ళు మూస్తాను. అప్పుడు సమాజంలో తల ఆకాశానికెత్తుకుని తిరుగుతాను" అంటున్నారు ఇంజనీరు మూర్తిగారు.

ఆయన కూతురు ఒక రెసిడెన్షియల్ కాలేజీలో ఎమ్‌సెట్ మెడిసిన్ లాంగ్ టెర్మ్ చదువుతోంది.

తరువాతి అబ్బాయిని మరో ప్రముఖ రెసిడెన్షియల్ కాలేజీలో లాంగ్ టెర్మ్‌లో చేర్పించాడు.

కూతురు డాక్టరైపోవాలి. కొడుకు ఇంజనీరు అయిపోవాలి. అంతే!

ఆయన లైఫ్ యాంబిషన్ తీరిపోతుంది. భార్య ఈయన మాటలు వింటోంది. ఉన్నది ఇద్దరు పిల్లలు. ఇద్దరూ ఇంట్లో లేరు ప్రస్తుతం. అమ్మాయిని నాలుగు సంవత్సరాల నుంచి అంటే ఇంటర్ మొదటి సంవత్సరం నుంచి రెసిడెన్షియల్ కాలేజీలోనే పడేశారు. రెండుసార్లు మెడిసిన్ ఎమ్‌సెట్‌కి వెళ్ళింది. మళ్ళీ లాంగ్ టెర్మ్‌లో పడేశారు.

అబ్బాయిని ఈ సంవత్సరమే పదవ తరగతి పరీక్షలు అవంగానే వేసవి సెలవులకు కూడా ఇంట్లో ఉండనియ్యకుండా రెసిడెన్షియల్ కాలేజీలో పడేశారు. తనూ, భర్త వాడిని కాలేజీ హాస్టల్‌లో దింపి వచ్చేటప్పుడు వాడు గుడ్ల నిండా నీళ్ళతో తన్ను జాలిగా చూసిన చూపులు మర్చిపోలేకపోతోంది. అన్నం ముందు కూర్చుంటే వాడే గుర్తుకు వస్తున్నాడు.

ఉదయమే లేపంగానే 'అమ్మా నిన్నే చూడాలే ముందు' అంటూ తన ముఖాన్ని కళ్ళకద్దుకుంటాడు. తరువాత తనకు హార్లిక్స్ తియ్యగా కలిపి ఇస్తే

## సక్సెస్‌ఫుల్ లైఫ్



**మ**నిషి ఎలాంటి కలలు కంటాడో, తన జీవితం ఎలా ఉండాలని కోరుకుంటాడో, ఏదైతే సాధించాలని కోరుకుంటాడో దానికి అనుగుణంగా అతని వ్యక్తిత్వం వికశిస్తుంది. ఏదైనా ఒక నిర్దిష్టమైన లక్ష్యం ఉన్నప్పుడే అతను మనిషి అనిపించుకుంటాడు. లక్ష్యం లేని వ్యక్తులు జీవితంలో ఏదీ సాధించలేరు.

**లక్ష్యం:**

- లక్ష్యం నిర్దిష్టంగా, క్లియర్‌గా ఉండాలి. లక్ష్యాన్ని చేరుకోవాలన్న ధృఢ నిశ్చయం, ఏకాగ్రత అవసరం.
- మనస్సులో నిరాశా భావాన్ని చోటు చేసుకోని వద్దు. ఏ వ్యక్తి మనస్సులో అయితే నిరాశా భావం చోటు చేసుకుంటుందో ఆ వ్యక్తి లక్ష్యాన్ని చేరుకోలేడు.
- అనుకూల ప్రతికూల వాతావరణంలో కూడా ఒకే రకంగా ఉండగలగాలి. అలాంటి వ్యక్తులకు గమ్యాన్ని చేరుకోవడంలో విజయం సాధించగలరు.

**సమయం:**

- సమయం విలువ తెలిసిన వ్యక్తి మాత్రమే జీవితంలో అనుకున్న లక్ష్యాన్ని సాధించగలుగుతాడు. అందుకే ప్రతి పనిని అనుకున్న సమయానికి పూర్తి చేయగల అలవాటును చేసుకోవాలి.
- ఎవరైతే సమయం విలువ తెలుసుకోలేరో వారు జీవితంలో లక్ష్యాన్ని అందిపుచ్చుకోగలిగే అనేక రకాలైన ప్రయోజనాలను కూడా ఉప యోగించుకోలేరు.
- జీవితంలో సక్సెస్ అవ్వాలంటే ఎప్పటి పనిని అప్పుడే చెయ్యాలి. వాయిదా వేయడం మంచిది కాదు.
- సమయాన్ని వృథా చేసుకుంటే ఆ తరువాత పశ్చాత్తాపడటం మినహా చేయగలిగేది ఏమీ ఉండదు.

**వినమ్రత:**

- చిన్న చిన్న వినమ్రత పూరితమైన పనులు కూడా మనిషిని లక్ష్యం చేరుకోగలగడంలో సహాయపడతాయి. కాబట్టి ప్రతి ఒక్కరితో వినమ్రంగా మాట్లాడటానికి ప్రయత్నించాలి. అప్పుడే ఇతరుల దృష్టిలో మీరు గొప్ప వారిగా కనిపించగలుగుతారు.
- ఎంతటి వినమ్రత ఉంటే అంతటి విజయాన్ని ఆ వ్యక్తి సాధించగలుగుతాడు.
- మనం ఎదుటివారితో వినమ్రంగా మాట్లాడితే వారు కూడా అలాగే మాట్లాడతారు.
- వినమ్రత మీలోని మంచి గుణాలకు పునాది వంటిది. ఇది మిమ్మల్ని మహాత్ముల్ని చేయడమే కాదు, మీపై ఇతరులకు గౌరవభావాన్ని కలిగిస్తుంది. మీరు కోరుకుంటున్నట్టే ఇతరులు కూడా మీ నుంచి అదే కోరుకుంటారు.

**- భారతి**

చంటిపిల్లాడిలా రోజూ "అమ్మా బలే బాగుందే" అంటూ త్రాగేవాడు. హాస్టల్లో ఏం చేస్తున్నాడో? తన ఫొటో ఇచ్చింది. హార్లిక్స్ సీసా ఇచ్చింది.

"ఏమిటి? నా పాటున నేను మాట్లాడుతున్నాను. ఏమీ మాట్లాడవేం?.."

"ఏం మాట్లాడమంటారు? పిచ్చి నాన్న పదిహేనేళ్ళ నుంచి మనల్ని వదిలి ఒక్క రోజన్నా ఉండలేదు. ఒక్కసారిగా వాడిని తీసుకువెళ్లి హాస్టల్లో పడేశారు. ఏం చదువులో...ఏమిటో...?"

"చాల్లే నీ గారాబం వల్లనే వాడు పాడైపోతున్నాడు. తల్లిగా నువ్వేం చెయ్యాలో అది చెయ్యి. అంతే కాని, తండ్రిగా నేను చేసే ప్రయత్నాలకు అడ్డు రావద్దు. పిల్లల్ని అతి గారాబం చేసి పాడు చెయ్యకూడదు. నాకు మాత్రం పిల్లలంటే ప్రేమ లేదంటావా? బుజ్జిదాన్ని వదిలి ఉండలేక మొదట్లో రాత్రుళ్ళు నువ్వు చూడకుండా ఏడ్చేవాణ్ణి. కాని వాళ్ళ భవిష్యత్తు కోసం కాస్త కరుగ్గా ఉండాలి మరి" అన్నారు మూర్తిగారు.

"అంటే నేను అనేది నెమ్మదిగా మనల్ని వదిలి ఉండటం అలవాటు చెయ్యాలి కాని ఒక్కసారి మన నుంచి విడదీసి పంపేస్తే పిల్లలు బెంబేలెత్తిపోతారండి."

"చాల్లే! ఇక మాట్లాడకు. రాత్రికి ఫోను చేసి ఇద్దరితో మాట్లాడు. ఏడవకుండా సరిగ్గా మాట్లాడు. తెలిసిందా?" అన్నారాయన.

ఇద్దరి పిల్లలకు ఫోన్ చేద్దామని మూర్తిగారు తయారవడం ఆలస్యం. మూర్తి గారి భార్య నెత్తిమీద నీళ్ళ కుండ దింపేసింది. పిచ్చి తల్లి పిల్లల్ని వదిలి ఉండలేక ఆమె ఆవేదన.

ఇంతలో...

ఇంటి ముందు కారు ఆగిన చప్పుడైంది.

గబగబా ఇంట్లోకి వచ్చారు కొంతమంది.

"అయ్యా మూర్తి గారంటే మీరేనా?"

"అవును. నేనే" ఆయన ఎ.సి.బి. వాళ్ళు రైడ్‌కొచ్చారేమోనని కంగారు పడిపోతున్నారు.

"మేము మీ అబ్బాయి చదివే రెసిడెన్షియల్ కాలేజీ నుంచి వస్తున్నాం. మీ అబ్బాయికి సీరియస్‌గా ఉంది. బయలుదేరండి"

"ఇదేంటండి? కారులో వచ్చారు కదా! కూడా తీసుకువస్తే ఇక్కడే వైద్యం చేయించుకునేవాళ్ళం కదా! టైం వేస్ట్. వాడి చదువు పాడైపోతుంది" అంటున్నారు మూర్తిగారు.

"తరువాత మాట్లాడుకుందాం. ముందు బయలుదేరండి. అమ్మా! మీరు కూడా బయలుదేరండి" అన్నారు వాళ్ళు మూర్తిగారి భార్యను చూసి. ఆమె పరిస్థితి నెత్తి మీద నీళ్ళ కుండ దింపడం కాదు. నెత్తి మీద నుంచి జలపాతం ప్రవిస్తోంది. ఆమెను కంట్రోల్ చెయ్యలేకపోతున్నారు.

"మా చంటికి ఏమైంది? చెప్పండి. బావున్నాడా?" అని ఆక్రోశిస్తోంది పిచ్చి అమ్మ.

మూర్తిగారు నోట మాట రాక తన కొడుక్కి ఏమైందోనన్న ఆందోళనతో ఏడ్వలేక, నిలబడలేక, కూర్చున్న చోట నుంచి కదలలేక, కూర్చోలేక, అటూ ఇటూ పచార్లు చేస్తు, కారువేపు భార్యకు పరుగులు పెట్టారు.

రెసిడెన్షియల్ కాలేజి తమ ఊరి నుంచి మూడు గంటల ప్రయాణం.

కారు మూర్తిగార్ని, భార్యను ఎక్కించుకుని బయలుదేరింది. దారిలో వీళ్ళ ప్రశ్నలకు ఎవరూ జవాబు చెప్పడం లేదు. అంతకంతకు వాళ్ళ ఆందోళన రెట్టింపు అయిపోతోంది.

కారు రెసిడెన్షియల్ కాలేజీ కాంపౌండ్‌లో ప్రవేశించింది. కాంపౌండ్ నిండా జనం, పోలీసులు, ఫోటోగ్రాఫర్లు టెన్షన్‌గా ఉంది. గబగబా పరుగు లాంటి నడకతో మూర్తిగారు అబ్బాయి ఉండే గదికి వెళ్ళారు.

అక్కడ...నేల మీద నిర్జీవంగా పడి వున్నాడు తన కొడుకు. సీలింగ్‌ఫ్యాన్‌కి వేలాడుతున్న బలమైన తాడు.

తల్లి పడిపోయింది, స్పృహ లేకుండా. ఆమెను స్ట్రెచర్ మీద కాలేజీ కాంపౌండ్ డాక్టర్ దగ్గరకు తీసుకువెళ్ళారు.

మూర్తిగారు, జరిగిందేమిటి? అని అంచనా

## మంచి ఊహ!

ఊహ
మంచిదయితే స్వర్గానికి ఎత్తుతుంది!
చెడుదయితే పాతాళానికి నెట్టుతుంది
మంచీ చెడుల మిళితమైతే
త్రిశంకు స్వర్గంలో పడేస్తుంది
నేటి నీ ఊహ
రేపటి తరంలో
ఒక్కడికైనా ప్రాజెక్టు కావాలి!

- గుడిమెట్ల గోపాలకృష్ణ

వేసుకుంటున్నారు. తను ఎక్కడ ఉన్నాడు? తన కొడుకు ఎందుకు నేల మీద పడివున్నాడు? తనకూ ఏదో అయిపోతోంది.

"సర్! కూల్‌డౌన్. ఉదయం వరకూ బానే ఉన్నాడు. చాలా హుషారుగా చదువుకునేవాడు. టెస్ట్ కూడా అటెండ్ అయ్యాడు. లంచ్‌కి అందరితోపాటు రాకపోతే, వచ్చి చూస్తే ఫ్యాన్‌కి వేలాడుతున్నాడు. చాలా బుద్ధిమంతుడు. దేశం ఒక మంచి ఇంజనీరుని కోల్పోయింది" అని సంతాపం ప్రకటించాడు ట్యూటర్.

అంతా యాంత్రికంగా జరిగిపోతోంది. నిర్జీవమైన తన కొడుకుని పోలీసులు తీసుకువెళ్ళిపోయారు. చంటి తలగడ దగ్గర ఎర్ర అట్ట వున్న నోట్‌బుక్ ఉంది.

"ఇదేమిటి? ఎప్పుడూ చూడలేదు నేను" అనుకుంటూ ఆ నోట్ బుక్ తెరిచారు మూర్తిగారు.

అందులో...

మొదటి పేజీలో

"ఎమ్సెట్ హింస"

గత నాలుగేళ్ళుగా మా ఇంట్లో ఎమ్సెట్ హింస మొదలైంది.

అక్క డాక్టరైపోవాలట.

నేను ఇంజనీరు అయిపోవాలట.

మా తెలివి తేటలు, మా కెపాసిటీ మా ఇష్టాయిష్టాలు వాళ్ళకు అవసరం లేదు.

కొన్ని పేజీలు తిరగేశాడు.

ఆ రోజు

అక్క డాక్టరైనట్టు నేను అక్కని ట్రీట్‌మెంట్ చెయ్యమని జోక్ చేస్తున్నాను.

ఈలోగా

నాన్నగారు ఉగ్రరూపంతో వచ్చారు.

"వెధవా దాన్ని చదువుకోనియ్. నువ్వు చదువుకోకుండా ఏమిటీ కబుర్లు? టెన్త్‌లో నైన్టీ పర్సెంట్ రాకపోవాలి. నీ పని చెప్తాను. కబుర్లు చాలు, చదవండి" అని కసురుతున్న నాన్నగార్ని కోపంగా చూస్తున్నాను.

"ఏమిటా చూపులు? ఇంజనీరు చదవడం ఇష్టం లేదా? అడుక్కుతింటావ్? రోగ్! పిచ్చివేషాలు వెయ్యకుండా చదువుకో. లేకపోతే బెల్ట్ తీసేశానంటే ఒళ్ళు చీరేస్తాను. "నాన్న కోపంగా అరుస్తుంటే నాకు చాలా భయం వేసింది.

మూర్తిగారు మరో కొన్ని పేజీలు తిప్పారు.

ఆ రోజు

అమ్మ ఒడిలో పడుకున్నాను.

అమ్మ గులాబ్‌జామ్‌లు నాకు ఇష్టమని చేసి నా నోట్లో పెడుతోంది.

ఆ రోజు నా పుట్టినరోజు.

ఎక్కడి నుంచి వచ్చారో నాన్నగారు, ఉగ్రరూపంతో "అలాగే గులాబ్‌జాంలు నోట్లో పెట్టు. నాశనమైపోతాడు వెధవ. చదువుకోమని చెప్పక గారం చేస్తున్నావ్. చాల్లే! లేచి వెళ్ళి చదువుకో" అని కసిరారు. ఏం చదువు రా బాబూ. ఎప్పుడూ చదువులేనా? నేను కొంచెం సేపు అమ్మ ఒడిలో పడుకోకూడదా? ఛీ! ఏం చదువు?

ఏమిటీ పరీక్ష నాకు?

మూర్తిగారు మరో నాలుగు పేజీలు తిప్పారు.

నేను అక్క టీ.వీ చూస్తున్నాం. సచిన్ సెంచరీకి దగ్గరకి వచ్చాడు. ఎంతో టెన్షన్‌తో చూస్తున్నాం.

సచిన్ తొంభై తొమ్మిదిలో వున్నాడు. తరువాతి షాట్ కొట్టాలి. బౌలర్ బంతి తీసుకుని రన్ చేస్తున్నాడు.

ఈలోగా...

నాన్నగారు వచ్చారు.

ఎక్కడ నుంచి వచ్చారో బెల్టు చేతిలో ఉంది.

నన్ను అక్కని పిచ్చి పిచ్చిగా కొట్టసాగారు. అమ్మ అడ్డుపడితే అమ్మని కూడా కొట్టారు. చివరకు అమ్మకు కోపం వచ్చి బెల్ట్ చేతిలోంచి లాగి దూరంగా విసిరేసింది.

"నేనేమో వీళ్ళిద్దరూ, ఒకరు డాక్టరు, ఒకరు ఇంజనీరు అవుతారని ఆశపడుతుంటే, వెధవ క్రికెట్ చూస్తున్నారు. చూడు వీళ్ళకి బలిసింది. చదువుకోకుండా అడుక్కు తింటానంటే నేనెక్కడ చదివించను?" అంటూ నాన్నగారు గట్టిగా అరుచుకుంటూ తన రూంలోకి వెళ్ళిపోయారు. ఏడుస్తున్న మా ఇద్దరికీ బెల్ట్ దెబ్బల మీద ఫ్రిజ్‌లోంచి వెన్న తీసి రాసింది అమ్మ. అమ్మ దేవత! అమ్మ లేకపోతే మేమేం అయ్యేవాళ్ళమో. ఇద్దరం నాన్న గారి చేతిలో చచ్చివుండేవాళ్ళం.

మరో నాలుగు పేజీలు తిరగేశారు మూర్తిగారు.

ఎర్రని పెన్నుతో అండర్‌లైన్ చేసి ఉంది ఆ పేజి అంతా!

ఒకసారి ఏమయిందంటే...

బాబాయి కొడుకు పెళ్ళికి వెళ్ళాల్సి వచ్చింది. నాకు అక్కకి వాడంటే ఎంతో ఇష్టం. వెళ్ళాలంటే మమ్మల్ని ఈ హింస నుంచి తప్పించేవారు ఎవరు?

అక్కడికీ ధైర్యం చేసి అడిగాం. చాలా గొడవైంది. నాన్నగారు బెల్ట్ తీయబోయారు. మరోసారి బెల్ట్ దెబ్బలు తినే ఓపిక లేదు మాకు.

మమ్మల్నిద్దర్నీ ఇంట్లో వదిలేసి, మాకు అవసరాలు చూడటానికి మా బంధువు ముసలామెను పెట్టి వెళ్ళారు. ఊరు వెళ్ళేటప్పుడు...టీ.వీ కనెక్షన్ తీసేశారు.

ఫోన్ డిస్కనెక్ట్ చేశారు.

సి.డి.ప్లేయర్ దాచేశారు.


టూ ఇన్ వన్ బీరువాలో పెట్టి తాళం వేశారు.

హోమ్ థియేటర్ సిస్టం పని చేయకుండా రిమోట్ నాన్నగారి బేగ్‌లో వేసుకున్నారు.

అప్పుడు వెళ్ళారు ఊరు.

వెళ్ళేటప్పుడు ఏ టైములో ఏ సబ్జెక్ట్ చదవాలి? ఏ టెస్ట్‌కి తయారవ్వాలి? అన్నీ వివరంగా చెప్పి వీటిల్లో ఏం తేడా వచ్చినా చంపేస్తానని బెదిరించారు.

మేము నాలుగు రోజులు గృహ నిర్బంధంలో వున్నాం. ఏమిటీ ఖర్మ?



# అవివాహితురాలిగా ఉండటం చిన్నతనం కాదు!

కాలం చాలా మారిపోయింది. మహిళ అబల కాదు సబల అన్న మాట నేడు ప్రతి నోటా వినిపిస్తోంది. అంతరిక్షంలోకి సైతం అవలీలగా దూసుకు పోతున్న మహిళ ఇంతకు ముందులాగా వివాహితురాలై భర్త అడుగుజాడల్లోనే నడుచు కోవాల్సిన అవసరం లేదని భావిస్తోంది. ఇందుకు కారణం నేటి మహిళ తమ కాళ్ళపై తాము నిలబడగలిగిన ఆర్థిక స్వాతంత్ర్యాన్ని సంపాదించుకొనగలుగుతోంది. భర్తకు బానిసగా బ్రతకాల్సిన అవసరం లేకుండా తమకంటూ ఓ స్వేచ్ఛా ప్రపంచాన్ని ఏర్పరుచుకొని జీవించాలని ఈకాలం అమ్మాయిలు కోరుకుంటున్నారు. ప్రముఖ పట్టణాల్లో అవివాహితుల సంఖ్య నానాటికీ పెరిగిపోతోంది. పెళ్ళి జీవితం కాదు. జీవితంలో ఒక భాగం మాత్రమే అన్న నిర్ణయానికి మహిళలు వచ్చేశారు.



50ఏళ్ళ క్రితం అవివాహితులను సమాజం చులకనగా చూసేది. అదో పెద్ద వైకల్యంగా ఆనాడు భావించేవారు. అయితే కాలంతో పాటు మనుషుల ఆలోచనల్లో కూడా మార్పు చోటు చేసుకుంది. బలవంతాన పిల్లలకు పెళ్ళిళ్ళు చేసే సాంప్రదాయం కనుమరుగై పోయింది. చదువుకున్న యువతీ, యువకులకు తల్లిదండ్రులు పూర్తి స్వేచ్ఛను అందిస్తున్నారు. తమ పిల్లలకు ఇష్టం లేకుండా పెళ్ళిళ్ళు చేయం అని మోడ్రన్ తల్లిదండ్రులు నిర్భయంగా చెబుతున్నారు. అవివాహితులుగా ఉండిపోవడం కేవలం మధ్యతరగతి వర్గాల్లోనే కాక, బాగా ధనవంతులైన ఇళ్ళల్లో కూడా జరుగుతోంది.

ఇంతకుమునుపు కట్నం ఇవ్వలేక తమ పిల్లలను అవివాహితులుగా ఉంచాల్సిన పరిస్థితి తల్లిదండ్రులకు ఎదురయ్యేది కానీ ఇప్పుడు మంచి ఉద్యోగాల్లో ఉండి వేలకు వేలు సంపాదించుకుంటున్నా వారు, కోట్లకు పడగ లెత్తిన వారి సంతానమైనా కూడా పెళ్ళి పట్ల కొందరు విముఖతను చూపిస్తున్నారు. ఇందుకు కారణం వారి ఆలోచనల్లో వచ్చిన మార్పు. తమకు నచ్చిన రీతిలో జీవించాలని కానీ ఆంక్షలు, నియమ నిబంధనలు, తమకు నచ్చిన జీవితభాగస్వామి ఎదురవక పోవడం, బాధ్యతల మధ్య కెరీర్‌ను కోల్పోతున్నామన్న ఆలోచనలు అవివాహితులుగా ఉంచడానికి కారణాలుగా దోహదపడు తున్నాయి.

వరకట్న చావులు, అబలలపై ఆత్యాచారాలు, కూడా కొందరికి పురుషుల పట్ల విముఖతను కలిగిస్తున్నాయి. కారణం ఏమైనా అవివాహితులుగా ఉండటం తాము ఏ మాత్రం సిగ్గు పడాల్సిన విషయంగా భావించడం లేదని మహిళలు భావిస్తున్నారు.

**- ఎమ్.నాగలక్ష్మి**

మా జీవితాలతో ఏమీ సంబంధం లేని, వావీ వరసలేని ఈ ఎంసెట్ చెరలో మేము ఎలా బంధీ అయిపోతున్నాం? ఎలాగ? ఏమో...

ఏమైపోతాయో మా జీవితాలు?

మరో రెండు పేజీలు తిప్పారు మూర్తిగారు.

నిజంగా ఈ రోజు నా జీవితంలో భయంకరమైన రోజు.

నాన్నగారు మా టెన్త్ పరీక్షలు రిజల్ట్ రాగానే తొంభై పర్సెంట్ రాలేదని నన్ను చితకబాది, ఈ రెసిడెన్షియల్ కాలేజీలో జాయిన్ చేశారు.

చిన్నప్పటి నుంచీ అమ్మను ఒక్కపూటైనా వదిలి ఉండలేని నాకు ఎంతో దిగులుగా ఉంది.

అక్క కూడా అంతే!

పాపం నేను ఎప్పుడైనా ఏడుస్తాను, చెబుతాను బయటికి. కానీ అక్క అలా చెప్పలేదు.

అక్క పాపం, మొదటి సంవత్సరం ఎమ్‌సెట్‌కి వెళ్తే ఫ్రీ సీటు వచ్చే రాంక్ రాలేదని అక్కని నానా హింసలు పెట్టి, మళ్ళీ లాంగ్ టర్మ్ కోచింగ్‌లో జాయిన్ చేశారు. అక్క నాన్నగారిని వదిలి అసలు ఉండలేదు పాపం. ఏడుస్తూ ఉంటుంది.

"అరేయ్ చంటీ! ఆ శవాలు, రోగాలు, డాక్టర్లూ, ఇంజక్షన్లూ, హాస్పిటల్స్ వాసన నాకు ఎలర్జీరా బాబూ! నాన్నగారు చెప్తే వినరు. ఏం చేయను?" అనేది నాతో అస్తమానూ.

ఈ ఎమ్‌సెట్ ఎవడు కనిపెట్టాడో మా ఖర్మకొద్దీ.

మరో నాలుగు పేజీలు తిరగేశాడు మూర్తిగారు.

ఆ పేజీలో ఎర్రని సిరాతో 'విడుదల' అని రాసి ఉంది పెద్ద అక్షరాలతో.

ఈ రోజు నేను ఏమైపోతానో! చాలా భయంగా ఉంది.

మా ఎమ్‌సెట్ బ్యాచెస్‌లో ఈ రోజు బాగా చదివే ఇరవై మందిని విడదీసి వేరే కోచింగ్ ఇవ్వడం మొదలుపెట్టారు. నేను ఆ ఇరవైమందిలో లేను. నాన్నగారు ఆ ఇరవైమందిలో నేను లేకపోతే చంపేస్తానన్నారు.

ఈ రోజు నాకు చావు మూడింది.

ఇక్కడ అమ్మ కూడా ఉండదు కాబట్టి, నన్ను గది తలుపు వేసి బెల్ట్‌తో కొట్టేస్తారు నాన్నగారు.

తప్పదు...

అందుకే...

నేను ఒక నిర్ణయం తీసుకున్నాను.

ప్రక్క పేజీలో రెండు చేతులెత్తి నమస్కారం చేస్తున్న బొమ్మ వేసి ఉంది.

నాన్నగారూ!

అక్కను, నన్ను చిన్నప్పటి నుంచీ (మాకు ఊహ తెలిసినప్పటి నుంచి) అక్కను డాక్టర్ని చేయాలని, నన్ను ఇంజనీర్ని చేయాలని బలవంతపు చదువులు చదివించే వారు. మా ఆలోచనలకు, మా కోరికలకు ఎప్పుడూ అవకాశం ఇవ్వలేదు.

మమ్మల్ని ఎప్పుడైనా ' ఏం చదవాలనుకుంటున్నారు?' అని అడిగారా? అలా అడుగుతారేమో అని మేము ఎంతో ఆశగా మీ ముఖాల వేపు చూసేవాళ్ళం. కాని అలా ఎప్పుడూ మీరు అడగలేదు.

పైగా, మేము చదివి, చదివి అలిసిపోతే కోర్సు పూర్తి అవలేదని మమ్మల్ని కించ పరిచేవారు.

ఇదెంత అన్యాయం?

ఒక్క నిజం చెబుతున్నాను.

మాకు ఈ చదువుల రేస్ ఇష్టం లేదు.

నిజం చెబుతున్నాను. అక్కకు కూడా డాక్టర్ చదవడం ఇష్టం లేదు. అక్కకి శవాలన్నా, రోగాలన్నా, హాస్పిటల్స్ అన్నా చచ్చేంత భయం, చిరాకు. ఆ వాతావరణం అంటే అక్కకి వాంతి వస్తుంది అని చెప్పేది నాకు.

దయచేసి అక్కను వదిలేయండి.

బ్రతికించండి. నాన్నగారూ! మీ ఇంజనీరు కాలేకపోయిన దురదృష్టవంతుడైన కొడుకు -

అప్పటి దాకా ధారలుగా కురిసిన కన్నీరు మూర్తిగారి కళ్ళ నుంచి ఆగిపోయింది.

తల పక్కకు తిప్పారు.

పరుగులతో తన కూతురు వస్తోంది ఏడుస్తూ...

కంటి నిండా నీటితో అస్తవ్యస్తంగా కనుపిస్తున్న కూతుర్ని అక్కున చేర్చుకున్నారు మూర్తిగారు.

## అంకితం

తమ పిల్లలకు ఇష్టం లేని ఎమ్సెట్ హింసకు బలి చేస్తున్న తల్లిదండ్రులకు నా ఈ ఆవేదన అంకితం. ❁